**Andhra Jyoti, Hyderabad, Aug 24 2008**

# టీసీఎస్ ఐటీ క్విజ్ విజేత చిరాక్ పబ్లిక్ స్కూల్

ఆన్‌లైన్-సిటీబ్యూరో : టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నిర్వహించిన ఐటీ క్విజ్‌లో చిరాక్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అపూర్వ త్యాగి, ఎ జార్జ్ రాయ్ విజేతలుగా నిలిచారు. హరిహర కళాభవన్‌లో శనివారం ఈ క్విజ్ జరిగింది. ఆరు పాఠశాలల విద్యార్థులు ఫైనల్‌లో పాల్గొనగా చిరాక్ పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. వీరికి రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషీ ట్రోఫీని, ల్యాప్‌టాప్‌లను అందజేశారు. ఆర్మీ స్కూల్ విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. వీరికి టీసీఎస్ జనరల్ మేనేజర్, ఏపీ రీజియన్ అధిపతి వి.రాజన్న ట్రోఫీని, డీవీడీ ప్లేయర్, డిజిటల్ కెమెరాలు అందజేశారు. క్విజ్‌లో పాల్గొన్న మిగిలిన విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన పెంచడంతోపాటు వారిలోని ప్రతిభను గుర్తించేందుకు ప్రతి సంవత్సరం టీసీఎస్ ఈ క్విజ్ నిర్వహిస్తోంది.